# పుస్తక సమీక్ష

పుస్తకాలను మించిన ఉత్తమ స్నేహితులు లేరు

## పాలమూరు నేలపై కురిసిన వాన




**ఉమ్మడి** మహబూబ్‌నగర్ జిల్లాలో సకాలంలో వర్షం పడితే రైతులకు సంబరం. ఏ కారణంతోనైనా వరుణుడు అలిగితే రైతుల కంట్లో కన్నీళ్ల ధారలే. వర్షచ్ఛాయ ప్రాంతం కావడంతో ఈ జిల్లాలో వాన కోసం కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తుంటారు. గంగుల నరసింహారెడ్డి 'వాన కురిసింది' కథా నేపథ్యం ఈ వాతావరణమే. ఈ కథలో రైతు అనంతరెడ్డి తన పంటకు అదునైన వానకోసం ఎదురుచూస్తుంటాడు. ఇల్లేమో వానొస్తే కురిసే మట్టిమిద్దె. కూతురు, అల్లుడు తొలిరాత్రి సందర్భంలో వానజల్లు మొదలవుతుంది. ఓవైపు ఇల్లు కురుస్తుంటుంది. దీంతో ఆ కొత్తజంట వాన కురవడమే ముఖ్యమని తమ సమాగమాన్ని వాయిదా వేసుకుంటుంది. రైతు సంతోషమే ప్రధానమని చాటుతుందీ కథ. ఈ సంకలనంలోని మరో 13 కథలు.. దేనికవే ప్రత్యేకం. రాత్రివేళ ఎన్నో భయాల మధ్య సమాజంలో ఓ వివాహితకు భద్రత కలిగినా, ఇంట్లో భర్త అనుమానించిన వైనం 'కుళ్లిన సంఘం'లో కనిపిస్తుంది. పల్లెల్లో కులాధిపత్యం నీడన బడుగుల బాధలను 'ప్రశ్న' కళ్లకు కడుతుంది. బ్యాంకులిచ్చే చాలీచాలని రుణాలతో చిన్న రైతులకు ఎదురయ్యే విపత్కర పరిస్థితిని 'ఎ లోన్ స్టోరీ' వివరిస్తుంది. పిరికితనానికి, మంచితనానికి మధ్య తేడాను 'రాముడు మంచి బాలుడు' తేటతెల్లం చేస్తుంది. 'ఒడిబియ్యం' మనుషుల మధ్య అనుబంధాలే ముఖ్యమని చాటుతుంది. 'కొనుక్కోవాలి' కథ వృద్ధులైన తల్లిదండ్రులు పిల్లల ఆప్యాయతను ఎలా పొందాలో వెల్లడిస్తుంది. వృద్ధాశ్రమం నుంచి సొంతూరు వెళ్లిన మనిషి తన మిత్రులతో ఆనందంగా గడపడానికి ఏ నిర్ణయం తీసుకున్నాడో 'శిథిల సంధ్యలో చిరుదీపం' తెలుపుతుంది. గంగుల నరసింహారెడ్డి వివిధ సందర్భాల్లో రాసిన ఈ కథలు పాఠకుల్లో మంచిని పెంచేలా సాగుతాయి.

**వాన కురిసింది**

**పేజీలు:** 144; **ధర:** రూ. 180
**ప్రచురణ:** రాగ ప్రచురణలు
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 90102 84700

### బుక్ షెల్ఫ్

**భావలావణ్యం**

**రచన:** లావణ్య బుద్ధవరపు
**పేజీలు:** 200;
**ధర:** రూ. 200
**ప్రచురణ:** కవి పబ్లికేషన్స్
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్
**ఫోన్:** 90004 13413




**కొంచెమైతే... వెలుతురే**



**రచన:** బొల్లారపు బాబన్న
**పేజీలు:** 117;
**ధర:** రూ. 100
**ప్రచురణ:** పాలపిట్ట బుక్స్
**ప్రతులకు:**
**ఫోన్:** 98487 87284


**పదనకొండవ శతాబ్దము నాటి తెనుగు భాష**



**రచన:** డా. చిలుకూరి నారాయణరావు
**పేజీలు:** 288; **ధర:** రూ. 200
**ప్రచురణ:** ఎమెస్కో
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు

# జాయ సేనాపతి

(...23వ పేజీ తరువాయి)



## పాఠక దేవుళ్లకు నమస్సు మనస్సులు..

22 సెప్టెంబర్ 2022న ప్రారంభించి ఈ వారంతో ముగుస్తోంది. మొత్తంగా 132 వారాలు. ఆ మహాపురుషుని జీవితమనే నృత్త హేల!!

ఈ 'జాయ సేనాపతి' అనే మహానుభావుణ్ని తెలుగు సమాజం ముందు మహోన్నతంగా నిలిపిన 'నమస్తే తెలంగాణ' పత్రిక యాజమాన్యానికి, వారి ఎనలేని సహకారానికి నా కృతజ్ఞతలు..
వేలవేల వినమ్ర వందనాలు!!

అలాగే ముల్కనూరు సాహితీ పీఠం వారికీ, ముఖ్యంగా మాన్యులు వేముల శ్రీనివాసులు గారికి శతకోటి వందనాలు. కాకతీయ చరిత్ర పట్ల శ్రీనివాసులుగారి అభిమానం వెలకట్టలేనిది.

ఓ మహాయుద్ధ యోధుడు, ఓ నాట్యాచార్యుడు, ఓ మండలేశ్వరుడు.. అయిన మహాపురుషుడు భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలోనే మరొకరు లేరు. అలాంటి మన తెలుగు ముద్దుబిడ్డను తెలుగు చరిత్రకారులు, సాహితీవేత్తలు, నాట్య వర్గాలు చాలా సింపుల్‌గా చూడటం.. మన సంస్కృతికే మాయని మచ్చ. 'అవునూ.. ఆయన జాయప కదూ.. మాకు తెలుసు..' అంటారు. వివరాలు చెప్పమంటే చెప్పేవారు ఎవ్వరూ లేరు.

ప్రముఖ నాట్యకారులు కూడా.. 'ఆయన గురించి విన్నాం.. ఎక్కడో చదివాం..' అంటారు గానీ, అంతకుమించి చెప్పలేకపోయారు.

అది నిన్నటి వరకు.. ఈరోజున జాయసేనాపతి సమస్త తెలుగు జాతికి తెలిసిన ప్రసిద్ధ నామం!!

ఆయన వేసిన నాలుగు శాసనాలు, ఆయన రచించిన నాట్య ప్రామాణిక గ్రంథం నృత్త రత్నావళి చదివి.. ఆయన పూర్తి వివరాలు సేకరించి మరికొన్ని ఇతర పరిశోధనలు పరిశీలించి.. ఆయన జీవితాన్ని నేనే డిజైన్ చేసుకుని ఈ నవల రాశాను. అనేక గ్రంథాలు కోరినవెంటనే ఇచ్చిన ''అన్నమయ్య గ్రంథాలయం– గుంటూరు, మహాపుస్తక సేకర్త శ్రీలంకా సూర్యనారాయణ గారికి, సుహాసిని మేడం గారికి కృతజ్ఞతలు. ముఖ్యంగా నేను రాసిన పాత్రలకు, సన్నివేశాలకు అపురూపమైన తన ఆలోచనలతో చిత్రించి ప్రాణం పోసిన చిత్రకారుడు, సోదరుడు శ్రీ దాకోజు శివప్రసాద్ గారికి కృతజ్ఞతలు.

నవలను ఆదరించి ప్రేమించి స్పందించి కాల్స్ చేశారు పెద్దలు, ప్రముఖులైన చరిత్రకారులు, వందలాదిమంది చరిత్ర ప్రేమికులు. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు.

**భవదీయుడు**
**మత్తి భానుమూర్తి.**

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

## సమాధానం:

మొదటి సమాధానం: బిలం (రంధ్రం), రెండో సమాధానం: నీళ్లు, మూడో సమాధానం: పడవ మునిగిపోదు. ఎందుకంటే ఆ పేడ ఎక్స్‌ట్రా బరువేమీ కాదు. అది గేదెల కడుపులోనుంచే వచ్చింది. నాలుగో సమాధానం: ప్రశ్నలో అమావాస్య అన్నాడు గానీ రాత్రిపూట అని ఎక్కడా చెప్పలేదు. అంటే అది పగటి పూట. ఐదో ప్రశ్న: ముగ్గురు డాక్టర్లు పురుషులు కాదు. మహిళలు. అందుకే రాజును బ్రదర్‌గా చెప్పారు.